తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
18 అక్టోబర్ 2025







# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## ప్రకృతిని కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందిద్దాం

- ప్లాస్టిక్ విషం.. ప్రకృతి పండుగా
- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**హయత్ నగర్, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** హయత్ నగర్ లోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఎకో బజారును ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ను కళాశాల ఎకో క్లబ్, పర్యావరణ అడవులు, వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ సహకారం తో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నక్క శ్రీనివాస్ యాదవ్, ముఖ్య వక్తగా పర్యావరణ వేత్త పాలడుగు జ్ఞానేశ్వర్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ క్యాంపస్ ఎకో బజార్లో భాగంగా విద్యార్థులచే ఇరవై ఐదు (25) స్టాళ్లను ఏర్పాటు చేశామని, అందులో తెలంగాణ వంటకాలు, మిల్లెట్, జ్యూస్లు, చేనేత ఉత్పత్తులు పుస్తక ప్రదర్శన, అనేక రకాలైన పిండి వంటకాలు విద్యార్థులే ప్రత్యేకం గా తయారు చేశారని వారు అన్నారు. స్టాళ్లలో జ్యూట్ బ్యాగులు, మట్టి ఉత్పత్తులు, మట్టి ప్రమిదలు, ఆవు పేడతో తయారు చేసిన ➢లోపలి పేజిలో

ఒకప్పుడు చెరువులు, నదులలో నీళ్లను అలాగే ముంచుకొని తాగేవాళ్లు కానీ ఇప్పుడు అలా తాగితే జబ్బు పడి చనిపోతున్నారు. ప్రకృతితో మమేకమై జీవించాలి తప్ప, ప్రకృతి ని నాశనం చేస్తే ప్రకృతి విలయ తాండవంలో అంతా కొట్టుకుపోతామని వారు తెలియజేశారు. లక్షద్వీపోత్సవంలో దీపాలు వెలిగించినట్లుగా, లక్ష వృక్షోత్సవం చేస్తే లక్షల మొక్కలను నాటాలనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్కరం పాటుపడాలని వారు చెప్పారు. ప్రకృతి అన్ని జీవులను సమానంగా చూస్తుందని, పర్యావరణాన్ని కాపాడే మంచి నాయకులు మన తరగతి గదులు నుండే రావాలని వారు ఆశిస్తున్నారు. "పుట్టిన రోజుల సందర్భంగా ఒక మొక్కను నాటండి పర్యావరణాన్ని రక్షించండి". దేశి విత్తనాలను కాపాడుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాము, దేశి విత్తనాలు నశించిపోతున్నాయి, వ్యవసాయం అంతా కార్పోరేట్ చేతుల్లోకి పోతుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని వారు గుర్తు చేశారు. నేను కోటి మొక్కలు నాటేదాకా చెప్పులు వేసుకోను అని దీక్షబూనాను, ఇప్పటి వరకు మూడు లక్షల 50 వేల మొక్కలు నాటానని మీరందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని కోరుతున్నాను. ఇంటి నుండి చేతి సంచి తో బయటికి వెళ్దాం, ప్రాణాంతక వ్యాధులు తెచ్చే ప్లాస్టిక్ బ్యాగుల వాడకం మానేద్దాం, మన పిల్లల భవితవ్యాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందిద్దాం అని పాలడుగు జ్ఞానేశ్వర్ వారు అన్నారు.

# ఎలాంటి అపోహలు నమ్మవద్దు

- కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నారు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్



**బొంరాస్ పేట, అక్టోబర్ 17 (జనం సాక్షి):** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కొడంగల్ నుండి అభివృద్ధి పనులు తరలిపోవడం లేదని ఆపోహలు సృష్టిస్తున్న వారి మాటలు నమ్మవద్దని,ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నారని గుర్తు చేశారు.ఎడ్యుకేషన్ హబ్ గా కోడంగల్ ను తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని,కొడంగల్ లో మహిళా డిగ్రీ కళాశాల,మెడికల్ కళాశాల, మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,నర్సింగ్ కళాశాల,వెటర్నరీ కళాశాల,ఐఐటి తదితర ➢లోపలి పేజిలో

# బోడుప్పల్‌లో చెత్తవేస్తే వెంటనే హెచ్చరిక

- స్మార్ట్ కెమెరాలతో నిఘా ప్రారంభం
- బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదు - కమీషనర్ ఏ శైలజా



**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్‌లో ఉదయం 5 గంటలుకాకముందే మున్సిపల్ కార్మికులు రోడ్లపై పరిశుభ్రత పనుల్లో నిమగ్నమై ఉంటారు. కానీ కొన్ని చోట్ల మాత్రం చెత్త గుట్టలు కనిపిస్తూ ఉండేవి. ఆ దృశ్యాన్ని మార్చాలని నిర్ణయించింది బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కొద్ది రోజులుగా నగరంలోని ముఖ్య ప్రాంతాల్లోస్ శివాలయం రోడ్, అయ్యప్ప స్వామి గుడి రోడ్, బంగారు మైసమ్మ గుడి నుండి చెంగిచెర్ల రోడ్ వరకు ➢లోపలి పేజిలో

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే
# స్కావెంజర్ల వేతన వేదలు

- 8 నెలలుగా అందని జీతాలు
- ప్రభుత్వం చెల్లించాలని వేడుకోలు



**బొంరాస్ పేట, (జనం సాక్షి):** మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో 65 మంది వరకు స్కావెంజర్లు విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాల సమయానికంటే ముందు వచ్చి తరగతి గదులను ఉడవడం, టాయిలెట్లను శుభ్రపరచడం వంటి వివిధ రకాల పనులను చేస్తూ పాఠశాల వదిలిన అనంతరం ఇంటికి వెళ్లి జీవనం సాగించే రెక్కాడితే డొక్కాడని స్కావెంజర్లకు ➢లోపలి పేజిలో

## బంజారా భవన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని బంజారా కాలనీలో దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బంజారా భవన్ అభివృద్ధి పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, ఏ ఈ హేము నాయక్, కాలనీ వాసులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీలైనంత త్వరగా బంజారా భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఏఈ హేము నాయక్ కు తెలిపారు. బంజారా కాలనీ, పరిసర కాలనీల లోని వరద నీటి కాలువల మాన్ హోల్ కవర్స్ తరచూ ధ్వంసం అవడం జరుగుతుందని ధ్వంసంమైన చోట ఎప్పటి కప్పుడు మ్యాన్ హోల్ కవర్స్ మరమ్మతులు జరిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జంజ్య నాయక్, బాలు నాయక్, ఎస్ టి మోర్చా డివిజన్ అధ్యక్షులు గోపాల్ నాయక్, భరత్ నాయక్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీ లోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులలో వేగవంతం పెంచి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్, పాల్గొన్నారు.

## ల్ఓసి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ కి చెందిన శివ కుమార్ కుమారుడు కన్నికంటి రుద్విక్ కి మంజూరు ఐన 1 లక్ష 10 వేల రూపాయల ల్ఓసినీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన నివాసం లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ల్ఓసి ద్వారా పేద కుటుంబాలకు వైద్యానికి అండగా నిలుస్తుంది అని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో బిఆర్‌సి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బంద్ ను విజయవంతం చేయాలి.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్టోబర్ 17 ( జనం సాక్షి) :** బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రేపు చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు బిఆర్‌ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజలు బంద్ ను విజయ వంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర వ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమని,బంద్ ను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసా గుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని ఆయన అభిప్రాయ పడ్డారు.బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసా గుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# బుగ్గరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి





- ఆరుట్ల బుగ్గజాతర సమీక్ష సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలంలో రూ. 175 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(జనంసాక్షి):** మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మంచాల మండలంలోని ఎల్లమ్మతండా, బోడకొండ, ఆంబోత్ తండా, ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద పర్యటించిన ఆయన రూ. 175 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుగ్గజాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా భక్తులు పాల్గొనే బుగ్గజాతర ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఆర్డీవో అనంత రెడ్డి, ఏసీపీ కేపీవీ రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుండెమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్,డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, బైరిక రమాకాంత్ రెడ్డి, కావలి బుగ్గరాములు, మార సురేష్, ఎర్పుల రాజు, మాధగోని జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాదరావు, దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## గవాయి పై దాడి హేయనీయమైన చర్య

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను



**కేశంపేట్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి పై దాడి హేయనీయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను అన్నారు. జస్టిస్ గవాయిపై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చిర్ర శీను మాట్లాడుతూ... దాడికి పాల్పడిన వ్యక్తి రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ రాజేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బైర్కాన్ పల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిర్ర రమేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు సిల్వేరు మల్లయ్య , నరసింహులు, కిష్టయ్య, రామ చంద్రయ్య, సాయిలు, చిర్ర ప్రభాకర్ ఉన్నారు.

## బీసీ బంద్ ను జయప్రదం చేయండి

### కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య



**కేశంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** జనాభాలో సగం మంది ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నేడు నిర్వహిస్తున్న బీసీ బంద్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాలు, ప్రజలు పాల్గొని జయప్ర దం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రావుల పెంట య్య పిలుపునిచ్చారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం బీసీ బిల్లును ఆమోదించిందని అన్నారు. బీసీలకు న్యాయబద్ధంగా కల్పి ంచాల్సిన రిజర్వేషన్ల పట్ల బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవల ంబిస్తున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్ల పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి ఏమా త్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పార్లమెంటులో 42% రిజర్వేషన్ల బిల్లును ఆమో దింపజేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని రావుల పెంటయ్య డిమాండ్ చేశారు.

## సుప్రీం చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**మల్కాజిగిరి,అక్టోబర్ 17(జనంసాక్షి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు శుక్రవారం మల్కాజిగిరి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తింపబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,మనోహర్,విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్,పిఎ శ్రీనివాస్, ప్రసాద్, గిరిబాబు,కుమార్,లక్ష్మీ రజిత,సురేష్,మోజెస్, నల్ల కుమార్ ,శివ, లక్ష్మణ్,స్వామి,మధు,వంశీ, మల్లికార్జున్,నరసింహ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**హయత్ నగర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో శుక్రవారం ఉదయం 10:00 గంటల సమయం లో హయత్ నగర్ ఎ మ్మార్వో ఆఫీస్ ఆవరణలో ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిందని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఇతని వయస్సు 45 నుండి 50 సం.ల వరకు ఉంటాయని, ఎవ రైనా గుర్తించినట్లయితే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తెలియజేయగలరు. ఫోన్ నంబర్స్ 8712662640, 8712662285.

# విద్యుత్ సమస్య లేకుండా ప్రభుత్వం కృషి

### చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్



**మొయినాబాద్ అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్ పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ చౌరస్తాలో గల పద్మావతి కాలనీలో నూతనంగా 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన దానిని భీం భరత్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాలలో 200 యూనిట్ల ఉన్న వారికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. అధిక కరెంట్ బిల్లు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడవద్దు అనే ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చెందుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యంగా పేద మహిళలు ఉద్యోగాలు ప్రైవేట్ లో చేస్తూ వచ్చిన వేతనాలు బస్ చార్జీలకే చెల్లించేవారని ప్రస్తుతం వారికి ఈ సౌకర్యం ఎంతో ఆర్థికంగా చేకూరుతుందని అన్నారు. మహిళలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎంతో ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సంజీవరెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్" తెలంగాణ బంద్ కు ఏఐఎస్ఎఫ్ మద్దతు

- విద్య, ఉపాధి, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్



**బోడుప్పల్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపిన బిల్లును ఆరు నెలలైన ఆమోదించకుండా ,42% బీసీ బిల్లు జివో నీ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని, బిజెపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రావలసిన హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం మద్దతుఅంటూ కేంద్రంలో బిజెపి బీసీ బిల్లును అడ్డుకుంటుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిలోకం కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ్యతిరేక విధానాలపై తల్లిదండ్రులను ఆలోచింపజేసి రానున్న రోజుల్లో బిజెపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో ఏనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఉపయోగం లేకుండా పోయిందని, బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ రాష్ట్రపతి చేత ఆమోదింపచేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేం దుకు రాజ్యాంగ సవరణ చేయాలని, 18వ తేదీన బీసీ జేఏసీ సంఘాల ఆధ్వ ర్యంలో "బంద్ ఫర్ జస్టిస్" పేరుతో నిర్వహిస్తున్న తెలంగాణ బంద్ కి ఏఐఎ స్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులు బంద్‌కి సహకరించాలని, ఈ బంద్ ద్వారా నైనా అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్రవేయాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ డిమాండ్ చేశారు.

### బిఆర్ఎస్ మండల పార్టీ

# అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



మర్పల్లి అక్టోబర్ 17 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని జంషాద్ పూర్ గ్రామానికి చెందిన బోయిని నర్సిములు ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపాడు. పంపిన నగదును జంషీద్ పూర్ మాజీ ఉప సర్పంచ్ ప్రభు యాదవ్, పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సర్దార్, బోయిని నారాయణ, గొల్ల దత్తు, మల్లేశం, మేలసంఘం రాములు, గొల్ల రాములు, బోయిని మల్లేశం, సైఫుద్దీన్, బోయిని రాములు, నరేష్ యాదవ్, పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు న్యాయం

### మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు



**కేశంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు న్యా యం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు అన్నారు. బీసీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు నేడు నిర్వహిస్తున్న బీసీ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా మద్దతునిస్తుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో రిజ ర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని గుర్తు చేశారు. ఆర్థిక , సామాజిక, రాజకీయ రంగాలలో వెనకబడిన బీసీలంతా ఐకమ త్యంతో పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకుందాన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు కు ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్లో చేర్చాలని నర్సింగ్ రావు డిమాండ్ చేశారు.

### సుప్రీం చీఫ్ జస్టిస్‌పై దాడి

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**అల్వాల్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారి పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన కార్యక్ర మం జరిగింది. దాడి వెనుక ఉన్న కుట్రదారులను గుర్తించి, సుప్రీం కోర్టు జడ్జిల సమక్షంలో విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో బచ్చులకూర స్వామి, శివ, రాజేష్, రాజు, బాబు, వంశీ, మధు, క్రాంతి, కురుమయ్య, కృష్ణయ్య, నరసింహ పాల్గొన్నారు.

# నేటి బీసీ బంద్ విజయవంతం చేయండి

### అల్వాల్ బీసీ జేఏసీ పిలుపు



**అల్వాల్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ కు మద్దతు ఇవ్వాలని అల్వాల్ బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చా రు. రిజర్వేషన్లు బీసీల అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ వ్యాపార వేత్తలు, ఉద్యోగులు, ప్రజలు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అల్వాల్ మండల బీసీ జేఏసీ నాయకులు సంతోష్ సాగర్, అశోక్, రామగిరి ప్రకాష్, కోలా జనార్ధన్, బత్తినీ నరసింహగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన...కేఎల్ఆర్



**మహేశ్వరం,అక్టోబర్17(జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని కేసితండా ప్రాథమిక పాఠశాలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ ఆర్ శుక్రవారం సందర్శించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం, చదువు,ఆటల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆసక్తికరమైన విషయాలు చెప్పాలన్నారు. ప్రాక్టికల్ గా గుర్తుండిపోయే అంశాలతో పాఠాలను బోధించా లన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్,మద్ది కరుణాకర్ రెడ్డి, ఆవులయాదయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### మాజీ సర్పంచ్ నూరుద్దీన్



**మర్పల్లి అక్టోబర్ 17 (జనంసాక్షి):** మర్పల్లి మండల పరిధిలోని జంషీద్ పూర్ గ్రామంలో బోయిని నర్సింలు (80) ఈరోజు శుక్రవారం ఉదయం ఆకస్మిక మృతి చెందినాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి అంత్యక్రియలకు నిమిత్తం 5వేల రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించారు. అంత్యక్రియల్లో మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ నసీరోద్దీన్, జంషీద్ పూర్ గ్రామ స్థానిక నాయకులు మాజీ ఉప సర్పంచ్ గొల్ల చంద్రయ్య, గొల్ల ప్రభు, గొల్ల సుభాష్, బోయిని గోపాల్, బోయిని మల్లేశం, బోయిని నారాయణ, గొల్ల దత్తు, గొల్ల ప్రవీన్, గొల్ల కిష్టయ్య ,పెద్ద గొల్ల నరేష్, మ్యాతరి నర్సింలు మరియు వివిధ గ్రామాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

- వెంకట్ రాములు గౌడ్



**బొంరాస్ పేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు.ఏర్పుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి అవసరాల కోసం రూ.28.50 లక్షలు కాడ ప్రత్యేక నిధులు మంజూరు కావడంతో శుక్రవారం నూతన బోరు వేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్,మాజీ ఉపసర్పంచ్ సంజీవరెడ్డి ,గ్రామ ప్రజలు కృష్ణయ్య శేఖర్,మొగులయ్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు బొలెరో ఢీ

• ప్రయాణికులకు తప్పిన ప్రమాదం



**కేశంపేట, అక్టోబర్ 17( జనంసాక్షి) :** ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటన కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామ శివారులో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం రాణి పేట్ నుండి ప్రయాణికులతో అఫ్జల్ గంజ్ కు బయలుదేరింది. బస్సు తొమ్మిది రేకుల గ్రామ శివారుకు చేరుకోగానే మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామం నుండి వ్యవసాయ కూలీలతో చిన్న ఆదిరాల గ్రామానికి వెళుతున్న బొలెరో వాహనం బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు కండక్టర్ రాజు కాలికి గాయాలయ్యాయి. బస్సు , బొలెరో వాహనాల ముందు భాగం దెబ్బతిన్నది. ఆర్టీసీ ప్రయాణికులతో పాటు బొలెరో లో ప్రయాణిస్తున్న కూలీలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంతో అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో ప్రమాదం సంభవించిందని బస్సు డ్రైవర్ కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

## సర్దార్ పటేల్ నగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17,(జనంసాక్షి):** సర్దార్ పటేల్ నగర్‌లో మందలపు సాయి బాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేజీఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయి బాబా చౌదరి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ, కరోనా కాలంలో కూడా ప్రాణాలపణంగా సేవలందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, రాఘవేంద్ర రావు, ఎస్.ఆర్.మోటార్స్ శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వసంత సునీల్, అన్నె బాబ్జి, చావా శ్రీనివాస్, కాజా నవీన్, నైన్ యాడ్స్ లక్ష్మణ్, గంగాధర్, రేఖా రాజు పాల్గొన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ అరవి ంద్, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ రేణుక, డాక్టర్ బిందు, డాక్టర్ కృష్ణ ప్రసాద్‌తో పాటు 25మంది సిబ్బంది సేవలందించారు. ఈ శిబిరంలో సుమారు 300మంది మహిళలు, పురుషులు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారు. ప్రజలు ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సాయి బాబు చౌదరిని అభినందించారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత హర్షనీయం

• మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**కేశంపేట్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షనీయమని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో రాజకీయాల్లోకి వచ్చి పదవులను ఆశించే వారికి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత రాజకీయ భవిష్యత్తుకు పునాది లాంటిదని అన్నారు. ఇద్దరు పిల్లల నిబం ధనతో ఎంతోమంది నాయకులు పదవులు ఆశించలేకపోతు న్నారన్నారు. ఇద్దరి కన్నా ఎక్కువమంది పిల్లలు ఉన్న వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణ జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనను ఎత్తివేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు మాజీ జెడ్పిటిసి విశాల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు





• పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్

**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి):** కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో ముందస్తు దీపావళి సంబరాలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం తాండూరు పట్టణం వినాయక చౌక్ సమీపంలో ని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో రెండు రోజులు ముందుగానే దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ మరియు డైరెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్ఞాన దేవత ఆశీస్సులను కోరుతూ సరస్వతి పూజతో వేడుక ప్రారంభించారు. 9వ తరగతి విద్యార్థి దీపావళి ప్రాముఖ్యత మరియు చరిత్రపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగాన్ని అందించారు. చీకటిని జయించడం మరియు చెడుపై మంచి విజయం అనే మంచి సందేశాన్ని వివరించారు. అదేవిధంగా మరో బాలిక లక్ష్మీ దేవిని స్తుతిస్తూ శ్రావ్యమైన పాటను ప్రదర్శించారు. దీంతో వేడుకకు భక్తిరసాన్ని జోడించారు అనంతరం. విద్యార్థులు క్రాకర్స్ కాల్చేటప్పుడు అనుసరించాల్సిన భద్రతా చర్యలపై ఆకర్షణీయంగా ప్రదర్శించారు, సురక్షితమైన మరియు పర్యావరణ అనుకూలమైన దీపావళి ఆలోచనను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారని వెల్లడించారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజలు దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలోఅదే దీపావళి పర్వదినంగా మారిందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయులు టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుడురేగళ్ల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

• మున్సిపల్ సిబ్బందికి బట్టల అందజేసిన సతీష్ రెడ్డి

**కాప్రా, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను కాప్రా డివిజన్లోని శ్రీనివాస్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల రామారావు , మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కలిసి వారి ఆశీర్వాదం తీసుకోన్నారు. అనంతరం ఉప్పల్ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కాప్రా సర్కిల్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరములుగా తన పుట్టినరోజు సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు ఇచ్చి భోజనాలు పెట్టి వారితో కలసి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అడిషనల్ డీసీపీ వెంకటరమణ గారు, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై సతీష్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, వివిధ పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు , యువ సంఘాలు , నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర బంద్‌ను బిసి సంఘాలు విజయవంతం చెయ్యాలి

• బిసి కార్మిక సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ గౌడ్



**శామీర్ పేట్ ( జనంసాక్షి):** బిసి సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ బిఆర్ఎస్, బిజేపి, సిపిఐ, ఎంఆర్పిఎస్, అన్నీ రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారని రాష్ట్ర బి సి కార్మిక సంఘం అధ్యక్షులు సి హెచ్. రమేష్ గౌడ్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. 60% నికి పైగా ఉన్న బిసిలకు 42 శాతము ఇవ్వడం న్యాయమైన డిమాండన్నారు. కొద్ది మంది ఉన్న అగ్రకుల నాయకులు అడ్డుకోవడం చాలా భాదాకరమని గల్లీ నుండి డిల్లీ వరకు సెగ పుట్టించాలన్నారు. 130 బిసి కుల సంఘాలు రాష్ట్ర బంద్ కు మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ వ్యతిరేకు లను ఎండగట్టి తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ బద్ద రిజర్వేషన్ సాధన కోసం ఈ బంద్ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచడం ద్వారా రాష్ట్రం లో అన్నీ కులాలకు రాజ కీయ ప్రాతినిద్యం పెరుగుతుందని అంతిమంగా రాజ్యాధికారంలో బిసి లకు దామాషా ప్రకారం వాటా దక్కుతుంది. సుప్రీం కోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అదిగమించే విదంగా అవసరమైతే పార్లమెంటులో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలని, డిమాండ్ చేస్తున్నాము. 42 % శాతము రిజర్వేషన్ వచ్చేవరకు అన్నీ రాజకీయ పార్టీలు పోరాడాలి. బిసి లు అంటే అన్నీ రాష్ట్రా లకు భయం పుట్టే విధంగా పోరాటం చేయ్యాలి. శనివారం రోజు జరిగే బందుకు సహకరించాలి. అన్నీ కుల సంఘాలు బందుకు మద్దతు ఇవ్వాలి. ఇది మన బిసి ల పోరాటము. పోరాటము ద్వారానే సాద్యము కానిది ఏమి లేదని సి హెచ్ రమేశ్ గౌడ్ తెలిపారు.

## బాణాసంచా దుకాణాల్లో, పటాకులు కాల్చే వారు జాగ్రత్తలు తప్పనిసరి

• అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి



**శామీర్ పేట్ ( జనంసాక్షి):** బాణాసంచా దుకాణాలు నడిపించే వారు, పటాకులు కాల్చే వారు పలు జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ వి.ధనుంజయ రెడ్డి సూచించారు. బాణా సంచా దుకాణాలు నడిపించే వారు, పటాకులు కాల్చే వారు దగ్గరలో వాటర్ డ్రమ్స్ పెట్టుకోవాలని, ఫైర్ సేఫ్టీ కిట్, బాణాసంచా దుకాణాల్లో ఎట్టిపరిస్థి తిలో మైనర్లు ఉద్యోగులుగా పెట్టకూడదన్నారు. పటాకులు కొనుగోలు చేసే వారుషాపు దగ్గరలో కాల్చవద్దని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ తెలి పారు. అదేవిదంగా దుకాణాదారులు పెట్టే స్టాల్ ను చుట్టు ప్రక్కల ఎక్కువగా ఖాళీ ఉండేలా చూడాలని, పటాకులు కాల్చే వారు దగ్గర ఉండి కాల్చవద్దని హెచ్చరించారు. పటాకులు కాల్చే వారు దగ్గరలో నీటిని ఉంచడంతో పాటు మిగతా పటాకులను దూరంగా ఉంచాలన్నారు. కాలుష్యం కాకుండా పటాకులు కాల్చాలన్నారు. కాల్చిన పటాకులు చల్లారే వరకు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఏమైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే 8712699398 ఫైర్ కార్యాలయంకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం

## రాజ్ భవన్ ముట్టడి అరెస్ట్



**రాజేంద్రనగర్, అక్టోబర్17 (జనంసాక్షి):** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టింది. శుక్రవారం సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజ్ భవన్ ముట్టడి నిర్వహించారు. ఆ సందర్భంగా రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. సిపిఎం పార్టీ సభ్యులు కేంద్ర ప్రభుత్వం బీసీలకు కల్పించే హక్కులను అడ్డుకుంటోందని, వెంటనే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికలో నిలబడే అభ్యర్థులకు తీపికాబురు

- తెలంగాణ ప్రభుత్వం పై హర్షతి రేకలు
- ఎమ్మెల్యే శంకరయ్య కు అభినందనలు




**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాబినెట్ కీలక మైన నిర్ణయం తీసుకుంది దీనిపాట్ల యావత్ తెలంగాణ ఎన్నికలో నిలబడే అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే లకు హర్షతి రేకలు వెలువేతాయి. ఇందులో భాగంగా షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య కు జిల్లేడు చౌదరిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు శాలువాతో సన్మానించి. ప్రభుత్వం మంచినిర్ణయం తీస్కునందుకు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వలు కూడా తీస్కొని నిర్ణయాలు ప్రజాపాలన ప్రభుత్వం తీస్కొని రాష్ట్ర ప్రజలకు న్యాయంచేస్తుందని పేర్కొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి

- సిపిఎం జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య
- నేటి బీసీ బంద్ అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలి

**బొంరాస్ పేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి స్పందించాలని సిపిఎం జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య అన్నారు.శుక్రవారం దుద్యాల మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ దగ్గర విలేకరులతో మాట్లాడుతూ శనివారం నిర్వహించే బిసి బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.బీసీల రిజర్వేషన్ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రంలో అడ్డుకుంటూ మరోవైపు రాష్ట్రంలో బంద్ కు మద్దతు ఇచ్చిందని బీసీలకు 42 శాతం అమలు చేస్తే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో నేడు రాజభవన్ ముట్టడికి వెళుతున్న ఆయనను స్థానిక పోలీసుల అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాజు, మల్లేశం,ఆశన్న, వెంకటయ్య,సూరి తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మ్ హౌస్, రిసార్ట్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి




- లేదంటే చర్యలు తప్పవు
- మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఫార్మ్ హౌస్ నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలి, లేదంటే చర్యలు తప్పవని మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి హెచ్చరించారు. రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఫార్మ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులతో శుక్రవారం మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందడంతో ఫార్మ్ హౌస్, రిసార్ట్ లు ఏర్పాటు చేస్తున్నరన్నారు. ఫార్మ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులు తప్పనిసరిగా అవసరమైన పార్టీలకు కచ్చితంగా అనుమతులు తీసుకొని ఫంక్షన్లు ఏర్పాటు చేసుకోవాలి. ఫార్మ్ హౌస్, రిసార్ట్ లలో మొత్తం కనిపించేలా సీసి కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చెయ్యాలి. ఏదైనా పోలీస్ అనుమతులు కావాలంటే ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలి. పోలీసులు ఫార్మ్ హౌస్, రిసార్ట్ లను పరిశీలించినప్పుడు సహకరించాలన్నారు. కుటుంభ అవసరాల కోసం ఫార్మ్ హౌస్ లు ఏర్పాటు చేసుకునే వాళ్ళు కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈవెంట్లు, పార్టీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా, డ్రగ్, ముజ్రా లాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వహకులదే అన్నారు. వాహన దారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వారి, ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు, సిఐలు మహేందర్ రెడ్డి, రవి కుమార్, నందీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, వేణు గోపాల్, ఫార్మ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాటం

- అశోక్, చంద్రశేఖర్
- అక్టోబర్ 25, 26న మేడ్చల్ జిల్లా సీఐటీయూ మహాసభలు

**కాప్రా, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కార్మిక వర్గ సమస్యలను చర్చించి, ఉద్యమ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయడానికి సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలు అక్టోబర్ 25, 26న చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్‌లో జరుగనున్నాయని జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్, కార్యదర్శి జె.చంద్రశేఖర్ లు తెలిపారు. శుక్రవారం కమలా నగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలు అక్టోబర్ 25, 26న చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్‌లో జరుగుతాయి. ఈ సందర్భంగా 25వ తేదీన డాక్టర్ ఏఎస్ రావు నగర్ గ్రౌండ్ నుండి రౌండ్ బిల్డింగ్ దగ్గరలోని ఏపీఐఐసీకాలనీ వరకు కార్మికులతో భారీ ర్యాలీతో నిర్వహించి అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. కార్మిక చట్టాల పేరుతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త లేబర్ కోడ్స్ తో పని గంటలు, సామాజిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు, వీటి అమలుతో కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, ప్రైవేట్ రంగ కార్మికులు, నిర్మాణ కార్మికులు అందరూ హక్కులు కోల్పోతారని హెచ్చరించారు. లేబర్ కోడ్స్ అమలు అంటే కార్మికులను అణగదొక్కే ప్రయత్నం. కార్మిక చట్టాలను రద్దు చేసి యజమానులకే అనుకూలంగా మార్చడం జరుగుతోంది. దీనివల్ల వేతనాలు తగ్గడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, పెన్షన్ సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలు మరింత పెరుగుతాయి అని నాయకులు అన్నారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం, కార్మిక హక్కుల ఉల్లంఘన, నిరుద్యోగం వంటి సమస్యలతో కార్మికవర్గం తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కనీస వేతనాలు జి ఓ లను సవరించకపోవడం, ఆర్థిక ఇబ్బందులకు కార్మికులకు గురవుతున్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహాసభల్లో సమగ్ర కార్యాచరణ రూపుదిద్దుకోనుంది అని చెప్పారు. కనీస వేతనం రూ.26వేలు అమలు, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయడం, సామాజిక భద్రత, పెన్షన్ హక్కులు, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదిస్తామని తెలిపారు. పరిశ్రమలలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు యూనియన్ స్థాయి అవగాహన, సంఘటిత పోరాటం అవసరం. వేలాది కార్మికులను సంఘటితం చేయడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కోశాధికారి ఉన్నికృష్ణ, ఉపాధ్యక్షులు పి.గణేష్, బి.వి.సత్యనారాయణ, పాల్గొన్నారు.




## తాండూర్ బీసీ బంద్‌కు పలు ఆటో యూనియన్ల మద్దతు


- ఆటో యూనియన్ సభ్యులు ఐక్యంగా ముందుకు రావాలి
- బీసీ జేఏసీ నాయకులు



**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి):** నేడు నిర్వహించే బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తాండూర్ బంద్‌కు తాండూర్ పట్టణంలోని ఆటో యూనియన్లు మద్దతు ప్రకటి ంచాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ న్యాయమైనదని, ఈ బంద్ ద్వారా ప్రభుత్వానికి బీసీల ఆవేదన తెలియజేయాలని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము బీసీ రిజర్వే షన్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. శనివారం తాండూర్ బంద్‌ను విజయవంతం చేయడానికి ఆటోలు నిలిపివేస్తాం.ఆటో డ్రైవర్లు ఈ సామాజిక ఉద్యమంలో భాగస్వామిగా నిలుస్తా మని అన్నారు.బీసీ జేఏసీ నాయకులు సయ్యద్ శుకూరు, గడ్డం వెంకటేష్, పరమేష్ ఈ బంద్ విజయం కోసం అన్ని ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

### మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**మోమిన్ పేట అక్టోబర్ 17 (జనంసాక్షి):** 18న తలపెట్టిన బీసీ బందును విజయ వంతం చేయాలని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మీడి యాతో మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చినందున బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశించామని అన్నారు. రాజకీయాలకతీతంగా బీసీలందరూ బందులో పాల్గొని మన హక్కులను మనము సాధించుకోవాలని అన్నారు. బీసీలకు వ్యతిరేకంగా కొన్ని రాజకీయ శక్తులు కోర్టుకు వెళ్లడంతో బిసి రిజర్వేషన్లకు అడ్డంకి ఏర్పడిందని సూచించారు. రాష్ట్రంలోని బీసీ సంఘాల నాయకులు అందరూ ఏకమై బందును విజయ వంతం చేయాలని అన్నారు.

జనంసాక్షి

# బీసీ బంద్‌కు అందరూ సహకరించాలి

**కొడంగల్ అక్టోబర్ 17(జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం కోసం మరో ఉద్యమానికి సమయం ఆసన్నమైందని మాజీ ఎంపీపీ పటేల్ విజయకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, సీనియర్ న్యాయవాది బోయిని వెంకటయ్య ముదిరాజు పలువురు మాట్లాడుతూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 18 న చేపట్టనున్న బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం బంద్ మాత్రమే కాదు ఇది బీసీల ఆత్మగౌరవ పోరాటం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యార్థి సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీసీ బంద్‌కు సంఘీభావం తెలపాలి. మన హక్కుల కోసం మనమే పోరాడాలి అన్నారు.ఈ సందర్భంగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. బీసీలకు రాజ్యాంగ ప్రాతినిధ్యం, న్యాయమైన రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాల్లో సముచిత



అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తాలూకా బీసీ సంఘం అధ్యక్షులుమన్నె బస్వరాజ యాదవ్, సీనియర్ న్యాయవాది బోయిని వెంకటయ్య ముదిరాజు , బీసీ సంఘం జిల్లా నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ , మాజీ సర్పంచ్ అరిగే ఓం ప్రకాష్ , తాలూకా బీసీ సంఘ కార్యదర్శి భగవంతు, ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా డిసిసి అధ్యక్షుల ఎన్నికలపై అభిప్రాయ సేకరణ

**రాజేంద్రనగర్, అక్టోబర్ 17(జనంసాక్షి) :**
రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు దిశ, స్థానిక నాయకత్వ బలోపేతం, బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయంపై విస్తృత చర్చలు జరిగాయి. అభిప్రాయ సేకరణలో వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సభ్యుడు, ఎంపీ రాబర్ట్ బ్రూస్, పీసీసీ ఉపాధ్యక్షుడు వినయ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గండిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్




తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలపరచడానికి సమష్టి కృషి అవసరమని, పార్టీ పునరుజ్జీవనం లో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతలో రాజకీయ చైతన్యం పెంచి, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల, టౌన్, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా నేతలు, యువ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ డాక్టర్ డివి. నరేష్ రాజ్

**కొడంగల్,అక్టోబర్ 17 (జనం సాక్షి):** డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ డివి నరేష్ రాజ్. లీడ్ ఇండియా ఫౌండేషన్ వారు మాజీరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో డాక్టర్ డి వి నరేష్ రాజ్ డి ఆర్ డి ఓ చైర్మన్ సతీష్ కుమార్, లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, చేతుల మీదుగా డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమం వివిధ పాఠశాల కరస్పాండేన్స్ , ప్రిన్సిపల్స్, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ బందును జయప్రదం చేయండి : గూడా ఐలయ్య



**కుత్బుల్లాపూర్ (జనం సాక్షి) :** నేడు రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని రాష్ట్ర ఓబిసి నాయకులు గూడ ఐలయ్య అన్నారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజాసంఘాల సమావేశం దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఐలయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడమే లక్ష్యంగా బీసీ సంఘం నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అరుణ్ బాబు, అఖిలభారత దళిత సేన అధ్యక్షులు జేమ్స్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎం జనార్ధన్, ఆర్ సిద్దయ్య, దళిత సంక్షేమ సంఘం నాయకులు భూదాల ఆనంద్ బాబు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సీక్రెట్ ఓటింగ్

**మల్కాజిగిరి,అక్టోబర్17(జనంసాక్షి) :** కలసికట్టుగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ అంజలి నింబాల్ కర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ అంజలి నింబల్కార్, స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇందిర హాజరయ్యారు.

ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ సీక్రెట్ ఓటింగ్ మరియు అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది.మల్కాజిగిరి నియోజకవర్గం లోని 9 డివిజన్ల నుండి పార్టీ ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు హర్ష వర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, అశోక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, చంద్ర శేఖర్, బీ కె శ్రీనివాస్, గుండా నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అపోహలు నమ్మవద్దు

కళాశాలలతో పాటు సమీకృత గురుకుల భవనాలను మంజూరు చేశారన్నారు.గురువారం కొడంగల్ కు కొత్తగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ని మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.మారుమూల మహంతిపూర్ లాంటి గ్రామాలకు ఏళ్ల తరబడి రవాణా మార్గం లేకపోవడంతో ఇబ్బంది పడ్డ ప్రజల బాధలను తెలుసుకొని పక్కా ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు గౌడ్,రాంచంద్ర రెడ్డి,అంజిల్ రెడ్డి,మల్లేష్,బాపల్లి సంతోష్ నాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో చెత్తవేస్తే వెంటనే హెచ్చరిక

సెన్సార్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను వ్యవస్థాపించారు. కెమెరా ముందు ఎవరైనా చెత్త వేస్తే, వెంటనే ఒక ఆటోమేటెడ్ వాయిస్ వినిపిస్తుంది. “దయచేసి ఇక్కడ చెత్త వేయకండి.”ఈ స్మార్ట్ నిఘా వ్యవస్థ మొదటి రోజే తన ప్రభావాన్ని చూపింది. ఇద్దరిపై చెత్త వేయడం పట్ల రూ.500 చొప్పున జరిమానాలు విధించగా, ఒక చెత్త వేయు వాహనంపై పోలీస్ కేసు కూడా నమోదైంది. ప్రజల్లో చర్చ చెలరేగింది ౹ ఇక నుంచి నిర్లక్ష్యంగా చెత్త వేసే వారు ముందు రెండుసార్లు ఆలోచించాలి!కమీషనర్ ఎ. శైలజా మాట్లాడుతూ, “ప్రజల సహకారం లేకుండా పరిశుభ్రత సాధ్యం కాదు. చెత్తను తప్పక స్వచ్ఛ వాహనాల్లోనే వేయాలి, సమస్యలు ఉంటే వార్డ్ సూపర్వైజర్‌ను సంప్రదించాలి,” అని సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత, వార్డ్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. నగర పౌరులు కూడా ఈ కొత్త ఆవిష్కరణను స్వాగతిస్తూ, తమ ప్రాంతాలను మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి, సంగీత , వార్డ్ ఆఫీసర్స్,వార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

వివిధ ఉత్పత్తులను విద్యార్థులు ప్రదర్శించారు. మానవుడు సహజ వనరులను విధ్వంసం చేస్తున్నాడు స్వార్థంతో అన్నింటినీ కొల్లగొట్టి తన ఇంట్లో పెట్టుకుంటున్నాడు అని అన్నారు. మానవ శరీరం లోని ప్రతి అణువణువునా ప్లాస్టిక్ నిండి ఉందని వారు వ్యాఖ్యానించారు. జల, వాయు కాలుష్యాలకు మానవుడు కారణం అవుతున్నాడు సహజ వనరులను కాపాడవలసిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉన్నదని చెప్పారు. ఎకో బజార్ ఉద్దేశం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, వృక్ష సంబంధ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా అనేక సమస్యల నుండి తప్పించుకోవచ్చు అని వారు తెలియజేశారు. ఎకో క్లబ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ యాదగిరి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, పర్యావరణ ఉత్పత్తులు, సంప్రదాయేతర వనరులు, స్వదేశీ ఉత్పత్తులు వాటి ఆవశ్యకత గురించి తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం దాన్ని నివారించాలని వారు తెలిపారు. పెద్దలు పిల్లలకు ఇవ్వగలిగే పెద్ద ఆస్తి స్వచ్ఛమైన ప్రకృతి, స్వదేశీ దీపావళి జరుపుకుందాం, స్వదేశీ క్రాకర్స్ కలుద్దాం, విదేశీ క్రాకర్స్ ను వదిలేద్దాం అని వారు తెలియజేశారు. అన్ని విభాగాల ఆధ్వర్యం లో స్టాళ్లను విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ బి నరసింహ, డాక్టర్ మధు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ యాదగిరి రెడ్డి, శారద, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, ధనరాజ్, ఎన్ సి సి వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగేంద్ర, నరసయ్య, డాక్టర్ మక్క, రమాదేవి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, బాల నరసింహ, శేఖర్, అపర్ణ చతుర్వేది, గీతా నాయక్, శ్రీపతి నాయుడు, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, గ్రంథ పాలకుడు డాక్టర్ ఏ దుర్గాప్రసాద్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు**


**మహేశ్వరం,అక్టోబర్17(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చిన బీసీ జేఏసీ కి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి సంపూర్ణ మద్దతును ఇస్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.బంద్ లో బహుజన కులాలు,బీసీ ప్రజలందరూ పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్ల వేతన వేదలు

సుమారు8 నెలలుగా జీతాలు రాకపోవడంతో అరిగోస పడుతున్నారు. ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు నుండి స్కావెంజర్లను వివిధ పాఠశాలల్లో నియమించింది.ఆగస్టు నుండి జనవరి వరకు మాత్రమే ఆరునెలల వేతనం రెండు విడతలలో విడుదల అయింది. ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్ పాఠశాలల పని దినాల వరకు, తిరిగి పాఠశాలలు ప్రారంభమైన జూన్ 12 నుండి ఇప్పటివరకు వేతనాలు అందలేదు.ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేయాలని వేడుకుంటున్నారు.



నా పేరు అనంతయ్య ఏర్పుమళ్ళ యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తున్నాను.సుమారు 8 నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది.



నా పేరు గోరెప్ప యూపిఎస్ బురాన్పూర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాను.ప్రభుత్వం మా జీతాలను వెంటనే విడుదల చేయాలి.



నా పేరు చంద్రకళ లింగంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జీతాలు రాకపోవడంతో మా బతుకులు ఆగం అవుతున్నాయి.








# నవీన్ యాదవ్‌కు భారీ మద్దతు

## అడుగడుగునా మార్మోగుతున్న నవీన్ యాదవ్ పేరు

- నామినేషన్ సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీ
- పండుగ వాతావరణాన్ని తలపించిన జూబ్లీహిల్స్
- తల్లిదండ్రుల ఆశీర్వాదం అనంతరం నామినేషన్ దాఖలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీ అఖండ విజయంతో ముగిసింది. ప్రజలు అడుగడుగునా చేరి, ఆశీర్వాదాల వర్షం కురిపిస్తూ, నవీన్‌కు మద్దతుగా నిలిచారు. డప్పుల శబ్దాలతో, కళా నృత్యాలతో, నినాదాల హెూరుతో జూబ్లీహిల్స్ వీధులు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. ప్రతిచూపులో ప్రేమ, ప్రతి నినాదంలో నమ్మకం 'నవీన్ అన్న గెలుపే ఖాయం' అని ప్రతిధ్వనించింది. తల్లిదండ్రుల ఆశీర్వదం, యాదగిరినగర్ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నామినేషన్ ర్యాలీకి బయలుదేరిన నవీన్ యాదవ్.. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపీ వీ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహా పలువురు కాంగ్రెస్ నేతలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
సిటీబ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :









